

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,14 నవంబర్ 2025

8 పేజీలు


### 'కొల్లేరు' సరిహద్దులను గుర్తించి

# నివేదిక సమర్పించాలి

**- రాష్ట్ర అటవీశాఖ చీఫ్ ప్రిన్సిపుల్ కన్జర్వేటర్ డా.చలపతిరావు ఆదేశం**






**ఏలూరు,మేజర్న్యూస్ :** కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర అటవీశాఖ చీఫ్ప్రిన్సిపుల్ కన్జర్వేటర్ డా.పి.వి. చలపతి రావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపుహాలులో రాష్ట్ర అటవీశాఖ అదనపు ప్రిన్సిపుల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియపాండే, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలఅటవీ, రెవిన్యూ, ఇరిగేషన్శాఖల అధికారులతోకొల్లేరు అభయారణ్యం, సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంలో కొన్ని అంశాలపై నివేదికలు కోరిన అంశాలపై అధికారులతో డా.చలపతిరావు సమీక్షించారు.ఈ సందర్భంగా డా.చలపతిరావు మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను అభయారణ్యం రూపొందించినప్పుడుఉన్న రికార్డులతో ప్రస్తుతం ఆధునిక లిడార్ సర్వేటెక్నాలజీ ద్వారా గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో జిరాయితీ, డి.ఫారం పట్టా భూములు వివరాలతో పాటు,ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సుప్రీం కోర్ట్ నియమించిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యం పై కొన్ని అంశాలపై నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించిందని, వాటినిసంబంధితశాఖల అధికారులు పరిశీలించివాటిపైనివేదికలనువెంటనే సమర్పించాలని డా.చలపతిరావు అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రాంతంలో నీటినిర్వహణకు బాధ్యత వహించే నీటిపారుదల శాఖ కొల్లేరు సరస్సు ప్రాంతం యొక్క వివరణాత్మక కాంటూర్ మ్యాప్లను అందించాలని ఇరిగేషన్శాఖ చీఫ్ ఇంజనీర్ను డా.చలపతిరావు ఆదేశించారు. ఉప్పుటేరు సరిహద్దులను గుర్తించి నివేదికలు సమర్పించాలని,దీనికరణంగా కొల్లేరు ప్రాంతంలో వరదలను నియంత్రించేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి , జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్

- తరువాయి 2లో..

### జిల్లా ప్రజల భద్రతే ధ్యేయంగా

# ట్రాఫిక్ నియంత్రణ

**- త్రిబుల్ రైడింగ్,నో హెల్మెట్,ట్రక్కు స్పీడ్ డ్రైవింగ్ ఉపేక్షించవద్దు**
**- సిసి కెమెరాలు, సిగ్నల్ వ్యవస్థ త్వరగా ఏర్పాటు చేయాలి**
**- జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి**



**భీమవరం,మేజర్న్యూస్:** జిల్లా ప్రజల భద్రతే ద్యేయంగా ట్రాఫిక్నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఏవిధమైన లోటుపాట్లకు ఎట్టి పరిస్థితుల్లో తావీరాదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను హెచ్చరించారు .గురువారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ, చేపట్టవలసిన చర్యలు, అక్రమణాల తొలగింపు,ఐరాడ్ వెబ్సైట్లో యాక్సిడెంట్ డెత్ కేసులు నమోదు, తదితర అంశాలపై పోలీస్, రెవెన్యూ,ఆర్అండ్బి,ఎన్హెచ్,రవాణాశాఖల అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.తొలుత భీమవరం పట్టణంలోని ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, తీసుకోవలసిన చర్యలపై భీమవరం డిఎస్పి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు. ప్రధానంగా డిఎన్ఆర్ కాలేజ్ రోడ్డు, టౌన్ హాల్ రోడ్డు, ఆర్టీసీ డిపో వద్ద బైపాస్ రోడ్డు మూడు రోడ్లు నిర్మాణంలో ఉండటం కారణంగా పట్నంలో ట్రాఫిక్ రద్దీఎక్కువగా ఉందని తెలిపారు. మొత్తం ట్రాఫిక్ అంతా భీమవరం ప్రధాన రహదారులనుండేవెళ్లవలసి వస్తున్నదని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న మూడు రోడ్లను డిసెంబర్15నాటికి కచ్చితంగా పూర్తిచేసి అందుబాటులో తీసుకురావాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.రోడ్డుకు ఇరుపక్కల హాకర్స్ తోపుడు బండ్లకు భీమవరం పట్టణంలోని

- తరువాయి 2లో..

## అమ్మవారి ఆలయంలో మహిళలను కించపరిస్తే ఉపేక్షించేది లేదు..

**- మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ**



**పెనుగొండ,మేజర్న్యూస్:**మహిళలను మాటలతోనైనా కించపరిచే చర్యలు హింసకింద పరిగణించాల్సి వస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ స్పష్టం చేశారు.మహిళలపై అవమానకరమైన పదజాలం వాడిన వారిని కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని ఆమె హెచ్చరించారు. గురువారం పెనుగొండలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని ఆమె సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు

- తరువాయి 2లో..

### లక్కవరం దోపిడి కేసులో

# మరో నిందితుడు అరెస్ట్

**- రూ.12 లక్షల విలువైన బంగారు,వెండి వస్తువులు స్వాధీనం**
**- విలేకరుల సమావేశంలో ఏఎస్పి సుస్మిత వెల్లడి**



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :**జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో జరిగిన డెకాయిట్ (బందిపోటు దొంగతనం) కేసులో మరొక నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్కు పంపించామని ఏఎస్పి సుస్మిత రామనాథన్ గురువారం మీడియాకు తెలిపారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏఎస్పీ మాట్లాడుతూ లక్కవరంలో సెప్టెంబర్ 23వ తేదీ తెల్లవారుజామున వందలపు లక్ష్మీకుమారి తన భర్తతో తనివాసంలో నిద్రిస్తున్న సమయంలో ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి పడకగదిలో ప్రవేశించి,దాడి చేసి,వారిని కట్టివేసి బీరువాలో ఉన్న 40 సవర్ల బంగారం ఆభరణాలు,2 కేజీల వెండి వస్తువులను దోచుకొని అక్కడ నుంచి పరార్ అయ్యారని తెలిపారు.జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ పర్యవేక్షణలో పోలీసులు, ప్రత్యేక బృందాలు విజయవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశామని తెలిపారు.పరారీలో ఉన్న నిందితుడు లావేటి చిన్నా దొంగతనాల్లో ఆరితేరినవాడని, బాపట్ల జిల్లా స్టూవర్ట్పురంనకు చెందిన అతడిని స్థానిక ఫైర్ స్టేషన్ సమీపంలో గురువారం పోలీసులు పట్టుకున్నారని తెలిపారు.ఇతను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా చిత్తూరు, బాపట్ల, గుంటూరు,

- తరువాయి 2లో..

## ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ను బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు



**మొగల్తూరు,మేజర్న్యూస్ :** ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ సబ్బితి శ్రీనివాస్ను ఏసిబి అధికారులమంటూ బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు.ఏసిబి రైడ్చేయకుండా ఉండాలంటే రూ.3లక్షలు అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. దీనితో ఆయన పలు ఖాతాల నుండి రూ.2 లక్షలు ఫోన్ పే చేశారు.

- తరువాయి 2లో..

# ఐఎల్ అభ్యర్థులను గెలిపించాలి : రాష్ట్ర అధ్యక్షులు చలసాని



**తణుకు,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు, ,నేషనల్ జనరల్ సెక్రటరీ చలసాని అజయ్ కుమార్,తణుకు బార్ అసోసియేషన్ను సందర్శించినట్లు స్టేట్ కమిటీ నాయకులు ఏలూరి అశోక్ కుమార్,అడబాల దుర్గ ప్రశాంతి తణుకు యూనిట్ తరుపున ఘన స్వాగతం పలికారు.అనంతరం బార్ అసోసియేషన్లో జరిగిన సమావేశానికి తణుకు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చోడే గోపి అధ్యకతన జరిగిన సమావేశంలో అజయ్ కుమార్ ముఖ్య అతిధి మాట్లాడారు.నిరంతరం న్యాయవాదుల సమస్యలపై ఐఏఎల్ పోరాడుతూనే ఉంటుందని అధికారంతో సంబంధం లేకుండా న్యాయవాదులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చిన నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.రాబోయే ఎలక్షన్ లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వెలిచేటి గోవిందరావు,రవిశంకర్ షరీఫ్,చెల్లు బోయిన రంగారావు,క్రాంతి ప్రసాద్, అనుకుల రమేష్, అంగజాల అజయ్,జనార్ధన్,గొల్లపల్లి అంబేత్కర్,కొండా శ్రీనివాస్, వెన్నపు సుధాకర్, రాపాక ప్రభాకర్,మెహర్ బాబా,యాకోబు రాజు, సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నట్లు చెప్పారు.

## లక్కవరం దోపిడి కేసులో మరో నిందితుడు అరెస్ట్

మొదటిపేజి తరువాయి

తూర్పుగోదావరి ఐదు దొంగతనం ఒక చీటింగ్ కేసులో విస్తృతమైన నేర చరిత్ర ఉందని వివరించారు. ఇతను వద్దనుండి రూ.12 లక్షల విలువ గల బంగారం,వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇతని వద్ద నుండి కామవరపుకోటలో 2024 సెప్టెంబర్ నెలలో ఒంటరిగా ఉన్న టోకూరి మంగమ్మ ఇంటిలో జరిగిన దొంగతనం కేసులో 11 గ్రాముల బంగారు గొలుసును కూడా స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. దీని విలువ రూ.1.80 లక్షలు ఉంటుందన్నారు. గతంలో లక్కవరం కేసులో అంగడి విల్సన్ బాబు గజ్జల వాసు దేవర శ్రీరామ్మూర్తి షేక్ బాజీలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూము 30 లక్షల విలువ గల బంగారు ఆభరణాలను దొంగతనానికి ఉపయోగించిన పరికరాలను స్వాధీన పరుచుకున్నామన్నారు ఇప్పటివరకు ఈ కేసులో నిందితులు అందరి వద్ద నుండి సుమారు 30 లక్షలు విలువ చేసే బంగారాభరణాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ఈ కేసులో మొత్తం ఐదుగురు నిందితుల వద్ద నుండి మొత్తం రికవరీ చేసిన ఆస్తి విలువ రూ.42 లక్షలు అని తెలిపారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన సీఐ ఎంవి సుభాష్,ఎస్ ఐ షేక్ జబీర్,ఏఎస్ ఐ నండూరి సంపత్ కుమార్, పిసీలు షేక్ షాన్ బాబు, ఎన్ రమేష్ కు ఏ.ఎస్.పి సుస్మిత అభినందిస్తూ వారికి రివార్డులతో సత్కరిస్తున్నామని తెలిపారు.

## ఇన్చార్గ్ సబ్ రిజిస్ట్రార్ను బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు

మొదటిపేజి తరువాయి

మరో 1 లక్ష వేయాలని డిమాండ్ చేసిన సైబర్ నేరగాళ్లు.అనుమానంతో శ్రీనివాస్ ఏసిబి అధికారులను సంప్రదించారు. మోసపోయానని గ్రహించి మొగల్తూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. మొగల్తూరు ఎస్సై విజయలక్ష్మి కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు నమాదక ద్రవ్యాలపై అవగాహన




**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, అలాగే ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం ఉండే చట్టపరమైన శిక్షలు గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకుగంజాయి,గుట్కా,సిగరెట్లు,వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దీర్ఘకాలిక ఆరోగ్యపరమైన ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లు డ్రగ్స్ వైపు తీసుకెళ్లే విధానంపై విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.పాఠశాల, పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలియజేయాలని సూచించడమైనది.ఈ కార్యక్రమంలో పెదవేగి ఎస్సై రామకృష్ణ ,ఈగల్ డిపార్ట్మెంట్ ఆర్ఎస్ఐ బి.ఉదయ భాస్కర్ ,హెచ్ సి బి. సూర్యచక్ర తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం : వ్యవసాయ అధికారి ఉషారాణి

**భీమడోలు ,మేజర్ న్యూస్:** భీమడోలు మండలంలో వరి కోతల ముమ్మరంగా సాగుతున్నాయని, ఇదే క్రమంలో ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం అయ్యాయని, వ్యవసాయ అధికారి ఉషారాణి తెలిపారు. ఈ నెలాఖరులోగా పూర్తిస్థాయిలో కోతలు.

ధాన్యం కొనుగోళ్ళు ఊపందు కుంటాయని వ్యవసాయ అధికారి అభిప్రాయపడ్డారు. మండలంలో 12,843 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు జరగగా 38 వేల మెట్రిక్ టన్నుల వరకు. దిగుబడి ఉంటుందని అంచనాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఎనిమిది వందల ఎకరాల విస్తీర్ణంలో కోతలు పూర్తయ్యాయని, 31 మంది రైతుల నుంచి 292 టన్నుల. ధాన్యం కొనుగోలు జరిగిందన్నారు. దీనికోసం మండల పరిధిలోని 12 రైతు సేవా సహకార సంఘాలు తమ సేవలను అందజేస్తున్నాయన్నారు. ధాన్యం సేకరణ ఏజెన్సీలుగా గుండుగొలను ,పూళ్ళ ,భీమడోలు సహకార సంఘాలతో పాటు, పొలసానిపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఏజెన్సీ వ్యవహరిస్తున్నాయని అన్నారు. ధాన్యం సేకరణకు 9లక్షల గోనె సంచులు అవసరం కాగా, రైతు సేవా కేంద్రాల వద్ద 2.70 లక్షల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయ న్నారు. ఆయా రైతు సేవా సంఘాల పరిధిలో కొనసాగుతున్న కోతలు ఆధారంగా, రైతులకు ఇబ్బంది లేని విధంగా గోనెసంచులను అందుబాటులో ఉంచామని, టార్పాలిన్ సేవలు అందించేందుకు తగు ఏర్పాటు చేశామన్నారు. మండల పరిధిలో పి ఎల్ 1100 రకం 9 వేల ఎకరాలలోనూ, స్వర్ణ 7029రకం 2వేల ఎకరాల్లోనూ మిగిలిన విస్తీర్ణంలో ఇతర రకాలు సాగు జరుగుతున్నాయని చెప్పారు.

# ఏఐటియుసి జిల్లా నూతన అధ్యక్షులుగా తొర్లపాటి,ప్రధాన కార్యదర్శిగా డాంగే





**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏఐటియుసి జిల్లా విస్తృత సమావేశాలు సందర్భంగా ఏఐటియుసి జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులగా తొర్లపాటి బాబు,ఆర్ శ్రీనివాస్ డాంగేలనును ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.గురువారం స్థానిక స్ఫూర్తి భవనంలో జరిగిన సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు చేయడం జరిగిందని వారు తెలిపారు.

బిజెపి అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ పరిరక్షణ దినంగా కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల్లో ఏఐటీయూసీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## 'కొల్లేరు' సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలి

మొదటిపేజి తరువాయి

టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి బి.విజయ,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ శేషుబాబు,ఎస్ఈ దేవప్రకాష్,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్, డిపిఓ కె.అనురాధ, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, అటవీ,రెవిన్యూ, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల భద్రతే ధ్యేయంగా ట్రాఫిక్ నియంత్రణ

మొదటిపేజి తరువాయి

ఒక ప్రాంతాన్ని చూపించి అన్నీ ఒకచోట ఉండి వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. రోడ్డు ఇరువైపులా మార్జిన్‌లో టూ వీలర్స్ పార్కింగ్, షాపుల వారి వస్తువుల ప్రదర్శన పూర్తిగా నియంత్రించాలని,దీనికి సంబం ధించి పర్యవేక్షణకు పోలీస్, మున్సిపల్ అధికారులు సిబ్బందితో టీంలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. త్రిబుల్ రైడింగ్, నో హెల్మెట్, ట్రక్కులు ఓవర్ స్పీడ్ కచ్చితంగా నియంత్రించడంతోపాటు, ఫైన్‌లు కూడా వేయాలని ఆదేశించారు.

పట్టణంలో టూ టౌన్, త్రి టౌన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,వన్ టౌన్‌లో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రారంభించాల్సి ఉందన్నారు. ప్రతి పాఠశాల బస్సు, ట్రక్కు, ఆర్టీసీ బస్సులపై పెద్ద అక్షరాలతో నా డ్రైవింగ్‌లో లోపం ఉందా '? అని రాయించడంతోపాటు, 'లోపం ఉంటే ఈ నెంబర్‌కు కాల్ చేయండి 'అని కూడా వ్రాయించాలన్నారు.

హైవేలపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. ట్రక్ డ్రైవర్లు రాష్ డ్రైవింగ్ తో కనిపిస్తే పోలీస్, రవాణా శాఖ అధికారులే జవాబుదారులన్నారు. రోడ్డు యాక్సిడెంట్లు కారణంగా మరణించిన వివరాలను ఎప్పటికప్పుడు ఐరాడ్ వెబ్సైట్లో అప్డేట్ చేయాలని, పెండింగ్ డేటాను వెంటనే అప్డేట్ చేసి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి జిల్లాలో జనవరి నుండి నవంబర్ వరకు జరిగిన రోడ్డు యాక్సిడెంట్లు, తదితర వివరాలను సమావేశంలో వివరించారు.

ఈ సమావేశంలో భీమవరం డివిజన్‌డిఎస్పీ ఆర్.జయసూర్య, తాడేపల్లిగూడెం డివిజన్ డీఎస్పీ డి.విశ్వనాథ్,మున్సిపల్ కమిషనర్ కె.రామ చంద్రారెడ్డి,బి ఆర్ అండ్ బి ఎస్.ఇ శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖ అధికారి ఎస్ఎండి కృష్ణారావు, 216 నేషనల్ హైవే పిడి బి శ్రీనివాస్, ఆర్ అండ్ బి 165 హైవే డిఈ ఎన్.శ్రీనివాసరావు, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ కళ్యాణ చక్రవర్తి, తహసిల్దార్ రావి రాంబాబు, జిల్లాలోని ఇతర ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో మహిళలను కించపరిస్తే ఉపేక్షించేది లేదు

మొదటిపేజి తరువాయి

చేశారు. అనంతరం స్థానిక మహిళా భక్తులతో సమావేశమై వారి సమస్యలను విన్నారు.ఈసందర్భంగా పలువురు మహిళలు ఆలయంలో తరచూ ఎదురవుతున్న చేదు అనుభవాలను వివరించారు.ఆలయ సీనియర్ ఉద్యోగి బంధువైన గణేష్ అనే వ్యక్తి అనధికారికంగా పౌరోహిత్యం చేస్తూ మహిళలతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని,తిట్లు, శాపనార్థాలు చేస్తూ భక్తులకు మనస్తాపం కలిగిస్తున్నాడని వారు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై ఇప్పటికే దేవాదాయ శాఖ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినా స్పందన రాలేదని బాధితులు తెలిపారు. మహిళా కమిషన్ తరపున న్యాయం జరుగుతుందనే నమ్మకంతో వినతిపత్రం అందజేశారు.

ఆలయ చైర్మన్ సత్తిబాబు, ఈవో, తహసీల్దారు సమక్షంలోనే డాక్టర్ శైలజ స్పందిస్తూ పవిత్ర స్థలాల్లో మహిళా భక్తుల భద్రతపై దేవాదాయ శాఖ బాధ్యత వహించాలని ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలిగించే వ్యక్తుల ప్రవర్తన హేయమని, వారిని తక్షణమే దూరం పెట్టాలని ఈవోకు సూచించారు.మహిళా కమిషన్ తరపున దేవాదాయ శాఖ అధికారులకు లేఖ రాసి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడించారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : కోస్టల్‌బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఇప్పటి నుంచి సరైన ప్రణాళికతో విద్యనభ్యసించాలని జంగారెడ్డిగూడెం కోస్టల్‌బ్యాంక్ మేనేజర్ కె.ఆంజనేయులు అన్నారు. శ్రీరామచంద్ర విద్యాసంస్థలో బాలల దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ నెల 14వ తేదీన బాలల దినోత్సవం పురస్కరించుకుని శ్రీరామచంద్ర విద్యాసంస్థల ప్రాంగణంలో ఛైర్మన్ బీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వీవీఎస్ జగదీష్‌కుమార్ అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం పురస్కరించుకుని ప్రతీ ఏటా బాలల తినోత్సవం జరుపు కుంటారన్నారు. నేటి బాలలే రేపటి మన దేశ భవిష్యత్తు అని బలంగా నమ్మేవారని, దేశంలో పిల్లల అభివృద్ధికి, సంక్షేమానికి ఎంతో కృషిచేశారన్నారు.ఛైర్మన్ బీవీ కృష్ణారావు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే ప్రతీ విద్యార్థి చిన్నతనం నుంచే అన్ని విషయాల్లో అవగాహన పెంచుకోవాలన్నారు. భారతదేశ భవిష్యత్తుకు పునాదులు బాలలే అని,వారి భవిష్యత్తు నిర్మాణానికి తల్లితండ్రులు, ఉపాధ్యాయులు విశేషంగా కృషిచేయాలన్నారు.డైరెక్టర్ బీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో మంచి ఉన్నతి కనబర్చుతోందని, విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్ర సాంకేతికపై పట్టు సాధించాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లోని విజేతలైన విద్యార్థులకు బహుపతి ప్రధానం చేశారు. విద్యార్థులు దేశ నాయకులు, సాంప్రదా వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– కళాభారతి పోటీల విజేతలకు అవార్డులు –కళాభారతి సంస్థ వారు ఇటీవల నిర్వహించిన డ్రాయింగ్ , హ్యాండ్ రైటింగ్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ వీవీఎస్ జగదీష్‌కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో భాగంగా వివిధస్థాయిల్లో నిర్వహించిన ఈ పోటీల్లో స్కూల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థి బి.జెస్సికా, 8వ తరగతి విద్యార్థి అరవింద్‌లు గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ఛైర్మన్ బీవీ కృష్ణరావు, డైరెక్టర్ బీవీ సత్యనారాయణ తదతరులు అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ కో–ఆర్డినేటర్ ఎం.ఉమ,ప్రిన్సిపాల్స్ ఎం.రాధిక,టి.హిమబిందు,ఎ.బోస్, ఎం. సూర్య కుమారి, ఏవో ఎం.మౌనిక,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన హెూంగార్డులకు చెక్కులు అందజేసిన జిల్లా ఎస్.పి




**ఏలూరు,మేజర్‌న్యూస్:** హెూంగార్డు విభాగంలో పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఆరిఫ్ ఖాన్ జీవీ పద్మావతి లకు శాఖ నుండి రావలసిన సొమ్మును చెక్కు రూపంలో అందజేశామని జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. వీరిద్దరికి ఒక్కొక్కరికి 5.20 లక్షల చొప్పున జిల్లా ఎస్పీ చెక్కులను స్వయంగా అందించారు. విశ్రాంత ఉద్యోగ జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని ఆయన ఆకాంక్షించారు. హెూంగార్డుల కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగు మున్సిపల్ షాపులకు వేలం



**నరసాపురం, మేజర్ న్యూస్:** పురపాలక సంఘం నందు గల వివిధ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సులో ఖాళీగా ఉన్న షాపు రూములను నెల వారి లీజుకు ఇచ్చుటకు గురువారం మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ పాటల యందు 4గురు పాటదారులు పాల్గొని హెచ్చు పాటకు పాడియున్నారు. మిగిలిన షాపు రూములకు ఈనెల 26వ తేదీ బహిరంగ వేలము నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో గుణ్ణం మురళీధర్ రావు, ఆర్ఐ కృష్ణమోహన్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో విజిలెన్స్ తనిఖీ

**– జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డా.వంటిపల్లి విజయకృష్ణ**




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం విజిలెన్స్ కమిటీ తనిఖీ నిర్వహించారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు డా. వంటిపల్లి విజయకృష్ణ తనిఖీలో పాల్గొని విద్యార్థుల హాజరు,నేటి మెనూ వివరాలు,ఎంత మంది విద్యార్థులు భోజన పథకాన్ని వినియోగించు కుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సరుకు నిల్వ వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. త్రాగు నీటి సౌకర్యాలను పరిశీలించారు. వంటశాలలో వంటకాల తయారీ ని పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించి మెనూ అమలు, వంటకాల రుచి, సిబ్బంది తీరు మధ్యాహ్న భోజన పథకం ఏ విధంగా అమలు చేస్తున్నారు, ఇబ్బందులు ఏమన్నా ఉన్నాయా వంటి తదితర విషయాలు ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వంటకాలు రుచిగా ఉన్నాయి అన్నారు. విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారని మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా అమలవుతోందని తెలియ జేశారు.

## జగనన్న కాలనిలో తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలి



**పోడూరు,మేజర్ న్యూస్.** పోడూరు మండలం చంద్రరాజు చెరువును ఆనుకొని ఉన్న జగనన్న కాలనిలో రోడ్లు అస్త వ్యస్తంగా మారాయి. రోడ్లు లేక కాలనీవాసులు నరకయాతన పడుతున్నామని వాపోతున్నారు. ఇటీవలే కురిసిన వర్షాలకు రోడ్లు అద్వానంగా మారాయి. కాలనీ ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతున్నా రోడ్లు అద్వానంగా ఉన్నాయని నడవాలంటేనే నరకయాతనకు గురవుతున్నా మని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారినా రోడ్లు అభివృద్ధికి నోసుకోలేదని ప్రజలు మండిపడ్డారు. మట్టితో గుంతలతో ఏర్పడిఉన్న రోడ్లలో కాలనీ వాసులు ఎలా నడుస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనిలో సుమారు 74 ఇల్లు స్థలాలు కేటాయించార ని,వాటిలో 56 మంది ఇల్లు నిర్మించు కున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కనీసం గ్రావెల్ వేసి రోడ్డు మార్గం చూపాలని కోరారు. అధికారులు స్పందించకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు మార్గం చూపాలని కాలనీ వాసులు అధికారులను కోరారు.

## డ్రోన్ సహాయంతో గుర్రపు డెక్కకు పిచికారి



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మురుగు కాలువలలో గుర్రపు డెక్కను హరించేందుకు అధికారులు నూతన పద్ధతులు అవలంబిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారండ్రోన్ సహాయంతో, మొగల్తూరు డ్రైన్ లో, కొప్పర్రు, బద్దవారి వంతెన దగ్గర, గుర్రపు డెక్కకు మందు పిచికారీ చేశారు.

## శక్తి టీంచే విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



**ఏలూరు,మేజర్‌న్యూస్:** సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని శక్తి టీం సీఐ సుబ్బారావు సూచించారు. స్థానిక సత్రంపాడులోని ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల పోలీస్ సేవలు పట్ల శక్తి టీం సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల కోసం 1930,మహిళా రక్షణ కోసం 181 అత్యవసర సమయాలలో 112 సేవలు వినియోగించుకుని పోలీసుల సహాయాన్ని వెంటనే పొంది,ఆత్మ రక్షణ పొందాలని సూచించారు. అప్రమత్తతే నేరాల నివారణ అని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సిబ్బందితో పాటు శక్తి టీమ్ ఎస్ఐ నాగమణి పాల్గొన్నారు.

## తుది సమరానికి చేరిన టెన్నిస్ సెమి ఫైనల్ పోటీలు




**పాలకొల్లు మేజర్ న్యూస్:** టెన్నిస్ ఫైనల్ పోటీలు.. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో 8వ తేదీ నుండి జరుగుతున్న సిహెచ్ బుద్ధ అవతారం రాజు మెమోరియల్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు గురువారం పాలకొల్లు ,కాస్మో కల్చర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోర్టులోను సింగిల్స్ డబల్ విభాగాలలో సెమి ఫైనల్ మ్యాచ్లలు హెూరాహెూరీగా జరిగినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టిముక్కల భూన్ రాజు విలేకర్లకు తెలిపారు.గురువారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లలో గెలిచిన విజేతలు శుక్రవారం 45,55,65,70 విభాగాలలో ఫైనల్ మ్యాచ్లు ఆడతారని,అనంతరం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో జరుగుతుందని,విజేతలకు కప్పులు, నగదు బహుమతి అందజేయనున్నట్లు భూన్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమానికి కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టముక్కల గాంధీ భగవాన్‌రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు,నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు,పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ ఇతర ప్రముఖులు పాల్గొంటారన్నారు.

## నేడు జంగారెడ్డిగూడెంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ పర్యటన



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే రోషన్ కుమార్ శుక్రవారం జంగారెడ్డిగూడెం పట్టణం లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఉదయం 10:30కు జంగారెడ్డి గూడెంలోని శాఖ గ్రంథా లయంలో జరగనున్న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్ర మం,అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. 11 గంటలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 11:30 నిమిషాలకు సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో లైబ్రరీ, లేబరేటరీ,ప్లేగ్రౌండ్లను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2గంటలకు స్థానిక గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొని కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయిస్తారని చింతలపూడి శాసన సభ్యుల వారి కార్యాలయం నుండి గురువారం స్థానిక మీడియాకు సమాచారం అందింది.

# నరసాపురం 'దేశం'లో నూతన ఉత్తేజం




– అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారానికి భారీగా అభిమానులు

– ప్రత్యేక ఆకర్షణగా ముస్లిం యువత

– పార్టీ బలోపేతం చేయాలి : షరీఫ్

**నరసాపురం,మేజర్‌న్యూస్:** నరసాపురం తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్తేజం కనిపిస్తుంది. నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అభిమానులు పెద్ద ఎత్తున హాజరవుతున్నారు. ఇటీవల ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ ఇతర పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో నిర్వహించారు. నియోజకవర్గ నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.గురువారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గ,పట్టణ,మండల, గ్రామ కమిటీలు క్లస్టర్ , యూనిట్, బూత్, వాటి అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మొగల్తూరు మండలాల నుండి పెద్ద ఎత్తున అభిమానులు హాజరయ్యారు.మునుపెన్నడూ లేని విధంగా ముస్లిం యువత, ఎస్సీ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండపంలోనికి వెళ్లేందుకు అవకాశం లేనంత మంది అభిమానులు హాజరయ్యారు. ఇతర ప్రాంతాల నుండి మంత్రులు,ఇతర పార్టీపెద్దలు ఎవరూ హాజరుకానప్పటికీ ఇంత పెద్ద ఎత్తున అభిమానులు రావటం తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని చర్చ నెలకొంది.ముఖ్య అతిథిగా మాజీ శాసన మండలి చైర్మన్, రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎమ్.ఎ. షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్తేజం వస్తుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు మరింత బలోపేతం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఇచ్చిన పదవులు చిన్నవి అయినప్పటికీ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి శంకు భాస్కర్‌నాయుడు, సిరిగినీడి రాజ్యలక్ష్మి తదితరులు మాట్లాడగా, అధికారి అనంతరామారావు,భూపతి నరేష్‌బాబు, పెంద్రశ్రీనివాస్, మౌలాలి, ఎర్రంశెట్టి నాగేశ్వరరావు, సంధి నరసింహారావు,ముక్కు బాబురావు, పలువురు సహకారసంఘాలచైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన




**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** వైయన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ 2 ఆధ్వర్యంలో మండలంలోని వేములదీవి ఈస్ట్ లో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు గురువారానికి నాలుగవ రోజుకు చేరుకున్నాయి. రోడ్ సేఫ్టీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సంస్కృత విభాగం పండితురాలు వరలక్ష్మి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో హెచ్ఆర్డీ సెంటర్ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశల కనుగుణముగా విద్యాభ్యాసం చేయాలని, టు వీలర్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. త్రిబుల్ రైడింగ్ వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యార్థులు జాగ్రత్త వహించి ప్రయాణాలు కొనసాగించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు యాకోబు, సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్‌తో మాట్లాడడమేనా ?

## పాఠాలు చెప్పేందుకు సమయమేది ?

– ఉపాధ్యాయుల పనితీరుపై గళమెత్తిన తల్లిదండ్రులు



**మండవల్లి/కైకలూరు,మేజర్‌న్యూస్:**మండవల్లి మండలంలోని ఇంగిలిపాకలంక జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులకు సెల్ ఫోన్‌తో మాట్లాడడమే సరిపోతుంది,పాఠాలు చెప్పేందుకు సమయమేది అని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.గురువారం వారు మాట్లాడుతూ పాఠశాలల్లో సెల్‌ఫోన్‌తో పనిలేని విధానం రావాలని అన్నారు.సెల్‌ఫోన్ ప్రభావంతో పిల్లలు పాడవుతున్నారని, ఉపాధ్యాయుల భోదన పైనా ప్రభావం పడుతోందని అన్నారు. రోజువారీ యాప్‌లతో రకరకాల సమాచారం అప్‌లోడ్, డౌన్‌లోడ్‌ల పేరుతో ఉపాధ్యాయులు నిరంతరం వ్యక్తిగత ఫోన్ లకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారన్నారు. కొందరు ఉదయం హాజరు మ్యాపింగ్ అయిన తరువాత బయటకు వెళ్లి పోయి.సాయంత్రం మ్యాపింగ్ సమయానికి తిరిగి వస్తున్నారని ఆరోపించారు. ప్రతి రోజు ఉదయం అసెంబ్లీ కూడా నిర్వహించడం లేదన్నారు.ప్రస్తుతం జరిగే పరీక్షల నిర్వహణ అస్తవ్యంగా ఉందని,బెంచీలు పక్క పక్కనే ఉండడం వలన మాస్ కాపీయింగ్‌కి అలవాటు పడుతున్నారన్నారు. పాఠశాలలులో జాతీయ ఐక్యత దినోత్సవం, అమరవీరుల దినోత్సవం ,సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా ఒక్క కార్యక్రమం కూడా,ఈ యాక్టివిటీ కూడా నిర్వహించలేదన్నారు.ఒకటి నుండి మూడవ తరగతులు ను హైస్కూల్ లో మెర్జ్ చేసినప్పటికీ ,అదే ఎలిమెంటరీ పాఠశాలలో తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు జావ,స్నాక్స్, భోజనం కోసం రాష్ట్ర రహదారిపై ప్రమాదకరంగా నడుస్తూ వెళ్ళవలసి వస్తుందని,ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయం వేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.విద్యార్థులు ఎదురుగా రాళ్ళతో కొట్టుకున్నా ప్రధానో పాధ్యాయుల చోద్యం చూస్తున్నారని అన్నారు.సరైన అజమాయిషీ లేక గత విద్యా సంవత్సరంలో కేవలం నలభై శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఇప్పటికైనా మండల,జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాల వైపు దృష్టి సారించి..విద్యార్థుల భవిష్యత్ ను కాపాడాలని పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు ముక్తకంఠం తో కోరుతున్నారు.

## డ్రైన్ కట్టేశారు సరే - నడిచేందుకు దారేది?



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** డ్రైన్ పోశారు సరే నడిచేందుకు దారి లేకపోతే ఎలా అంటూ పలువురు అసహన వ్యక్తం చేస్తున్నారు. జీలుగుమిల్లిలో గ్రామపంచాయతీ వద్ద ఇటీవల నూతనంగా డ్రైన్ నిర్మించారు. డ్రైనేజ్ నిర్మించి దానిపై నడిచేందుకు ఎటువంటి దారి వేయకపోవడంతో ఆ రహదారిలో ఉన్న కార్యాలయాలకు సొసైటీకి వెళ్లే రహదారికి మార్గం లేకపోవడంతో డ్రెయిన్ పోయడం వలన దారి కనుమరుగయ్యింది అని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజ్ నిర్మాణం అనంతరం రెండు రహదారులు కలిపేందుకు వాటిపై సిమెంటు చెక్కలను అమరిస్తే బాగుండేదని అలా కాకుండా రెండు రహదారులను విడివిడిగా వదిలేసి డ్రైనేజీ పోసి వదిలేయడంతో ఆ వీధిలోకి వచ్చే పలు వాహనాలు మోటార్ సైకిల్‌పై వచ్చే వారు ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఆ రహదారి వెంట సహకార సంఘం కార్యాలయం, ఎంపీపీ పాఠశాల, బాలికల వసతి గృహానికి వెళ్లేందుకు ప్రధాన మార్గం కావడం తో నిత్యసర సరుకులు సప్లై చేసే వాహనాలు, కార్యాలయానికి వెళ్లే రైతులకు స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

ఆ రహదారికి రావాలంటే గ్రామంలోని మరో రహదారి నుంచి తిరిగి రావాల్సి వస్తుంది మిగిలిన రహదారులు ఇరుకుగా ఉండడంతో ట్రాక్టర్లు,రైస్ లారీలు నిత్యవసర సరుకుల వాహనాలు గ్యాస్ బండలు సప్లై చేసే వాహనాలకు రాకపోకలకు ప్రయాణించేందుకు అనుకూలంగా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పి.రాజవరం రహదారి నుంచి సొసైటీ కి వెళ్లే రహదారికి సిమెంట్ చెక్కలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## నేడు టైకార్ చైర్మన్ 'బొరగం' అధ్యక్షతన గ్రీవెన్స్ డే



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** కొయ్యలగూడెం స్థానిక మార్కెట్ యార్డ్ నందు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన జాతీయ పార్టీ కార్యాలయం ఆదేశాల మేరకు గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజలు ఇతర సమస్యలను లిఖితపూర్వకంగా తెలియపరచాలని, సీఎంఆర్ ఫైల్స్ వంటి సమస్యలు ఉన్నవారు శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్కు తరలివచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు.

గ్రీవెన్స్‌లో అందినటు వంటి సమస్యలను అధ్యక్షులు నాయుడు, ఐటీశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. నియోజకవర్గప్రజలు ఈసదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లక్కవరం గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా అన్వర్ భాషా



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** మండలంలోని లక్కవరంశాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పఠాన్ అన్వర్ భాషా నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా దల్లి హరికృష్ణ, సెక్రెటరీగా మాగంటి మౌనిక, జాయింట్ సెక్రటరీగా కలపాల బాలాజీ, సభ్యులుగా బోసా రామాంజనేయులు, అలిపిరి అజయ్, తాడికొండ పెరుమాళ్ళు, గన్నమనేని సత్యనారాయణ,ఎ నాగేంద్ర కుమార్, కన్వీనర్‌గా గ్రంథాలయ కోశాధికారి మీర్జా రిజియా ఎన్నికయ్యారు. వీరిఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి కార్యక్రమాలు రూపొందించారు.

# మత్స్య కారులాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

– శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు



భీమడోలు,మేజర్‌న్యూస్: మత్స్యకారుల అభివృద్ధికి, మత్స్య సహకార సంఘాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన– ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ పథకం కింద భీమడోలు మండలానికి చెందిన 4 మహిళా మత్స్యకార సంఘాలకు యాజమాన్య ఖర్చుల క్రింద ఒక్కొక్క సంఘానికి రూ.2.54 లక్షల వంతున తొలి విడతగా రూ.10.16 లక్షలు. మంజూరయ్యాయి. జిల్లా పరిధిలో 194 మత్స్య సహకార సంఘాలు ఉండగా తొలివిడతగా మండలంలో నాలుగు మహిళా మత్స్యకార సంఘాలకు మొత్తాలు మంజూరయ్యాయి. మత్స్య సహకార సంఘాలు చేపట్టిన వ్యాపారాలు, సంఘాల అభివృద్ధి ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని రెండవ విడత నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. ఈ విషయమై శాసనసభ్యులు పి.ధర్మ రాజు చేసిన కృషిని పలువురు అభినందించారు. ఈ మేరకు మంజూరైన మొత్తాలను చెక్కుల రూపంలో శాసనసభ్యులు ఉంగుటూరులోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారని మత్స్య అభివృద్ధి శాఖ అధికారి భవాని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మత్స్య సంఘాల ఉన్నతికి కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభివృద్ధి శాఖ అధికారి భవాని మాట్లాడుతూ, మండల పరిధిలోని ఆగడాల లంక కుచెందిన రెండు, చెట్టున్న పాడు గ్రామానికి చెందిన ఒకటి,పూళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని.ఒక సంఘానికి పథకం లబ్ది అందించన్నారు. త్వరలోనే అర్హత ప్రాతి పదికన ఇతర సంఘాలకు పథకాన్ని వర్తింప చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గుండుగొలను సొసైటీ అధ్యక్షులు సిరిబత్తిన కొండబాబు,కూటమి నాయకులు కరణం పెద్దిరాజు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి



కైకలూరు,మేజర్ న్యూస్ : టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ బ్యాంకుల్లో పనిచేసే సిబ్బందికి పోలీసులు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్, డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ వారి ఆదేశాలపై కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్సై ఆర్ శ్రీనివాస్ ,వారి సిబ్బంది కలిసి మోసాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపై ఆధారపడి ఎదుర్కొంటున్న ప్రధాన సైబర్ నేరాలు గురించి వివరించారు.డిజిటల్ అరెస్ట్ మోసాలు కొందరు మోసగాళ్లు అధికారిక సంస్థలు (సిబిఐ, పోలీస్,నార్కోటెక్స్ వంటివి)నుంచి మాట్లాడుతున్నట్టు నమ్మించి నేరాలలో ఇరికించేమని భయపడతారు. సమస్యను పరిష్కరించాలంటే డబ్బును తమ ఖాతాకు పంపాలని డిమాండ్ చేస్తారు. ఏ ప్రభుత్వ సంస్థ కూడా ప్రజలను ఫోన్లో డబ్బులు డిమాండ్ చేయదు. అలాంటి కాల్స్ వస్తే వెంటనే కట్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలి అన్నారు. బ్యాంకు మోసాలు ఏటీఎం మోసాలు బ్యాంక్ అధికారులుగా నటిస్తూ, ఏటీఎం పిన్ నెంబర్లు ఓటీపీలు సి వివి నెంబర్ అడుగుతారని తెలిపారు. ఏటీఎం యంత్రాలపై మోసగాళ్లు పరికరాలను అమర్చి కార్డు వివరాలు దొంగలిస్తారు. ఎక్కువ వడ్డీ పేరుతో చేసే మోసాలు తక్కువ సమయంలో అధిక రాబడి వస్తుందని నమ్మబలికి అమాయక ప్రజలనుండి డబ్బులను పెట్టుబడిగా స్వీకరించి మోసం చేస్తారన్నారు.ఏటువంటి సైబర్ మాసానికి గురైన వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## ఉన్నతాధికారుల దృష్టికి

# హాస్టల్ సమస్యలు

### : టిడిపి నేత మేఘలాదేవి



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ ఎస్సీ బాలికల వసతి గృహాల అభివృద్ధికి సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘ లాదేవి పేర్కొన్నారు. మండలంలో పరింపూడి గ్రామంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం శిధిలావస్థకు చేరుకుంటు ఉదని సంబంధిత అధికారులు వసతి గృహ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. వసతి గృహాన్ని ఆమె గురువారం సందర్శించారు.వసతి గృహంలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి అని ఆమె ఆరా తీశారు. వసతి గృహంలో గోడలు బీటలు వాచ్చి కాంపౌండ్ వాల్ చుట్టూ ఉన్న గోడ శిథిలవస్తకు చేరుకోవడం, గేటు పడిపోవడం, విద్యార్థిని లు వినియోగించే బాత్రూంలు తక్కువగా ఉండడంతో విద్యార్థినిలు అనేక అవస్థలు పడుతున్నారని ఆమె తెలుసుకున్నారు.కనీసం వసతి గృహనికి రంగులు కూడా లేకుండా శిధిలవస్థకు చేరుకోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు కూడా సంబంధిత అధికారులు వసతి గృహాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండటం సరికాదని అధికారులను హెచ్చరించారు. వసతి గృహాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం

### : ఏవో భవానీ



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలను 9 క్లస్టర్‌లుగా చేసి 9 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారిణి జె.భవాని తెలిపారు.

ఆగిరిపల్లి ,చొప్పరమెట్ల, ఈదులగూడెం, సూరవరం ,నరసింగపాలెం, అడవి నెక్కలం, బొద్దనపల్లి, నూగొండపల్లి , ఈదర–1 రైతు సేవకేంద్రాల్లో ధాన్యం కొనుగోలు , డీసీఎంఎస్ ,ఎఫ్ పివో వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి పండించి పంట నమోదు పూర్తి అయిన రైతులందరూ ఆర్ ఎస్ కె లను సంప్రదించి, ప్రమాణాలు పాటించి తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి భవాని అన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

### : ఫుడ్ కమిషన్ సభ్యునికి వినతి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు ఈ లక్ష్మీరెడ్డి కి జంగారెడ్డిగూడెం రేషన్ డీలర్లు విన్నవించారు. గురువారం జంగారెడ్డిగూడెం విచ్చేసిన ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మీరెడ్డిని రేషన్ డీలర్ల రాష్ట్ర సంఘం కార్యదర్శి కంచర్ల రమేష్ జంగారెడ్డి డివిజన్ అధ్యక్షుడు పటాన్ అన్వర్ భాష పలువురు రేషన్ డీలర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లకు జంగారెడ్డి గూడెం ఎమ్మెల్యే పాయింట్లు బియ్యం కాటా వేసి ఇవ్వడం లేదని, అలాగే స్టేజ్ 2 కాంట్రాక్టర్ లారీలు వెళ్లలేని రేషన్ షాపులకు మినీ వ్యాన్ లో నిత్యవసర సరుకులు సరఫరా చేయడం లేదని ఫిర్యాదు చేశారు.ఈ విషయాలపై జిల్లా పౌరసరఫరా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు కంచర్ల రమేష్, పఠాన్ అన్వర్ భాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిఎస్ డిటి వెంకటేశ్వరరావు,రేషన్ డీలర్లు గుప్తా, చినరాజు,సత్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీ సూర్య డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా



నరసాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ ఎస్ డి సి అండ్ నేషనల్ కెరీర్ సర్వీస్, 1ఎం 1బి ఆధ్వర్యంలో గురువారం 'మెగా జాబ్ మేళా' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "యువత దేశ సంపద, మీరు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉన్నప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, అందుకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని కష్టపడి పనిచేసే మనస్తత్వం కలిగి ఉండాలని,ఎప్పుడూ ఓటమి అంగీకరించకుండా నూతన విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే అద్భుత అవకాశాలు సొంతం కాగలవని అన్నారు. ఈ తరహా ప్రోత్సాహం తమ ప్రభుత్వం నుండి ఎప్పుడు ఉంటుందని ఈ జాబ్ మేళా సదస్సులో యువతకు భరోసా ఇచ్చారు. సుమారు 370 మంది అభ్యర్థులు పాల్గొన్నఈ మేళాలో ఎంపికైన వారిని తమ తమ సంస్థల్లో నియమించుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్, జనసేన నాయకులుకోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల వైస్ ప్రెసిడెంట్, శ్రీ సూర్య డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ 1ఎం 1బి ప్రతినిధి జాన్,జాబ్ మేళాకు హాజరైన కంపెనీల హెచ్‌ఆర్ లు, స్థానిక నేతలు, ఉద్యోగ అభ్యర్థులు కళాశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడపాడులో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట



యలమంచిలి,మేజర్ న్యూస్ : మండలంలోని మేడపాడు గ్రామ దేవతలు జువ్వలమ్మ వెంకమ్మ అమ్మవార్లు కనకదుర్గమ్మ అమ్మ వార్ల గ్రహ ప్రతిష్ట పూజ కంకైర్యంను బుధ వారంఅత్యంత వైభవంగా వైభవంగా నిర్వహించారు. వేద పండితులు బాదంపూడి చిరంజీవి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# 16న విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహావిష్కరణ





**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** తొలి స్వాతంత్ర్య విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన పోరాటం కులం కోసం కాదని, దేశ ప్రజల స్వేచ్ఛ కోసమని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు ద్వారంపూడి వేణు గోపాల కృష్ణా రెడ్డి (పెంటపాడు) అన్నారు. గురువారం మండలంలోని మార్టేరు రెడ్డి కల్యాణ మండపం ప్రాంగణంలో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మార్టేరు సెంటర్‌లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరణకు సిద్ధం అయ్యింది. ఈ విగ్రహం నిర్మాణం కోసం సంఘం నుండి 10 లక్షలు వ్యయం చేస్తుండగా,విగ్రహాన్ని రూపొందించడంలో ప్రముఖ సినీ నిర్మాత కే.వి.వి.సత్యనారాయణ రెడ్డి (గిరి రెడ్డి– పేకేరు ) ప్రధాన దాత అయ్యారని నిర్మాణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సభలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర రోడ్డు–భవనాల శాఖా మంత్రి బి.సి.జనార్ధన రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖా మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, ఆచంట, అనపర్తి ఎమ్మెల్యలు పితాని సత్యనారాయణ, నల్లిమిల్లి రామకృష్ణా రెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఇతర రెడ్డి ప్రముఖులు గౌరవ అతిధులుగా పాల్గొంటారని,సభ అనంతరం 25 వ కార్తీక వన సమారాధన వేలాది మందికి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని ప్రముఖవిద్యా సంస్థల నిర్వాహకులు మేడపాటి విజయా రెడ్డి సంధాన కర్తగా వ్యవహరించారు.రాష్ట్ర రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి తాడి భీమా రెడ్డి (విశాఖపట్నం),పంచ గ్రామ రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు కే. కే. ఆర్. చంద్ర శేఖర రెడ్డి (ఆచారి),మూలా గురవమ్మ రెడ్డి ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మేడపాటి చిరంజీవి రెడ్డి,తమనంపూడి వెంకట రెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి,అల్లం భాస్కర రెడ్డి, కర్రి చంటి రెడ్డి, చింతా ధర్మా రెడ్డి,కొవ్వూరి అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు పెనుగొండ వాసవి ధామ్ నుండి బైక్ ర్యాలీ జరుగుతుందని తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కామవరపుకోట గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో ధరావత్ సుబ్బారావు ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కామవరపుకోట శాఖా గ్రంథాలయం సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 14 శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథ పాలకుడు తోట అరుణ్‌కుమార్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ షేక్ ఇబ్రహీం తెలిపారు. 14న వారోత్సవాలు ప్రారంభం, 15న పుస్తక ప్రదర్శన, 16న ప్రముఖుల ప్రసంగాలు, 17న సెమినార్లు, కవి సమ్మేళనం,18న విద్యార్థులకు వివిధ పోటీలు, 19న మహిళలకు పోటీలు, మహిళా సాధికారత చర్చ, 20న అక్షరాస్యత దినోత్సవం ర్యాలీ, బహుమతి ప్రధానం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

## 14 నుండి 58వ గ్రంథాలయ వారోత్సవాలు

**పాలకోడేరు,మేజర్ న్యూస్ :** ఈ నెల 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పాలకోడేరు శాఖ గ్రంథాలయమూ నందు జరుగుతాయని పాలకోడేరు గ్రంథాలయ అధికారి జెవి కృష్ణమూర్తి గురువారం తెలిపారు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో బాగంగా నవంబర్ 14న బాలల దినోత్సవం నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా 15 తేదీన పుస్తక ప్రదర్శన 16తేదీన వ్యాచరచన వ్యక్తిత్వం 17 తేదీన ఆటలపోటీలు 18 మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు 19న ఇందిర గాంధీ పుట్టినరోజు సందర్భంగా మహిళల దినోత్సవంగా ముగ్గుల పోటీలు నిర్వహించి 20 తేదీన డిజిటల్ గ్రంథాలయ వినియోగంపై అవగాహన,ముగింపు కార్యక్రమం జరుగుతుందని గ్రంథ పాలకులు కృష్ణమూర్తి తెలిపారు.

# ఉద్యోగులు,కార్మికుల సమస్యలపై ఉధృతంగా పోరాటాలు




**– ఏఐటియుసి రాష్ట్ర నేతలు పిలుపు**

**ఏలూరు,మేజర్ స్యూస్:** స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటియుసి జిల్లా విస్తృత సమావేశం బుధవారం జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను ఎత్తివేస్తు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లుగా మార్చిందని విమర్శించారు, ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటు వాళ్లకి ముక్కలు ముక్కలుగా చేసి అమ్ముతున్నారని దుయ్యబడ్డారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు కనీస వేతనం 26వేలు,కనీస పింఛన్ నెలకు 7వేలు ఇవ్వాలని గత కొన్నేళ్లగా కార్మిక సంఘాల పోరాడుతున్నాయని ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు.

ఈసమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు.

ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి కిషోర్, మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాట్ల పుల్లారావు, నాయకులు తొర్లపాటి బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాస్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గంధం అంజమ్మ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కారం కుమారి తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా బీర్సా ముండా జయంతి



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోమట్ల గూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ కారం విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా బిర్సా ముండా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీర్సా ముండా గిరిజనుల కోసం అనేక త్యాగాలు చేశారని వారు భారతీయ ఆదివాసి స్వతంత్ర సమరయోధుడని జానపద నాయకుడని ముండా గిరిజన జాతికి చెందిన వారని 19వ శతాబ్దపు చివరి రోజుల్లో బ్రిటిష్లను గడగడ లాడించిన నాయకుడని 22 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ లపై యుద్ధం ప్రకటించారని అలాగే స్వాతంత్ర ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని భారత పార్లమెంట్లోని సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటం కూడా ఏర్పాటు చేశారని గిరిజనుల కోసం పాటుపడిన వారిలో బిర్సా ముండా ఒకరిని వారన్నారు ఈ కార్యక్రమం మండలంలోని గోమ్ముగూడెం పంచాయతీలో గురువారం నిర్వహించారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అమరవరం పంచాయతీ కార్యదర్శి సాయిబాబు గొమ్ముగూడెం పంచాయతీ కార్యదర్శి రమేష్ స్థానిక టిడిపి నాయకులు గొల్లమూడి శ్రీనివాసరావు స్థానిక గిరిజనులు ఎం ఆర్ సి రమేష్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాతూరులో వైభవంగా ఒంటె విగ్రహ ప్రతిష్ట



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని పాతూరు అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం అత్యంత వైభవంగా ఒంటె విగ్రహం, కంచుగంట ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సుదర్శనం దుర్గబాబు, శిష్యబృందం ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుంచి పూజలు నిర్వహించిన అనంతరం వెయ్యిమందికి పైగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కామవరపుకోట భక్తాంజనేయ స్వీట్ షాప్ అధినేతలు వానపల్లి పండు అండ్ నారాయణ బ్రదర్స్ స్వామి వారికి ఒంటె విగ్రహాన్ని, ఘంటా సత్యనారాయణ, కనకదుర్గ దంపతులు కంచు గంటను బహూకరించారు.

## అభివృద్ధే ధ్యేయం : ఎంపీపీ గంజిమల రామారావు



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్** పరింపూడి పంచాయతీ పరిధిలో ఉన్న పలు రోడ్ల సమస్యలపై ప్రజల నుండి వస్తున్నటువంటి అభ్యర్థనలపై ఎంపీపీ గంజిమాల రామారావు దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొయ్యలగూడెం మండలం పరింపూడి గ్రామపంచాయతీ లో మారుమూల నివసిస్తున్న ప్రజలు రోడ్ల పై నడిచి వెళ్ళుటకు అవస్థలు పడుతున్నారు అని మండల ప్రజా పరిషత్ నిధుల నుంచి సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి మండలాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నామని అన్నారు.గురువారం వైయస్సార్సిపి శ్రేణులతో గ్రామంలో టేకు తోట ఏరియాలో 4లక్షల రూపాయల గ్రాంట్‌తో సిసి రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు,వైఎస్ఆర్సిపి నాయకులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# విద్యా - వైద్యం ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల సేకరణ



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : విద్యా-వైద్యం ప్రైవేటీకరణను వ్యతిరేకించమని వైసీ పి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు పొలమూరులో ప్రజల నుండి సంతకాల సేకరణ చేస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి చింతపల్లి గురు ప్రసాద్ గురువారం ఇక్కడ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం నిర్మించిన 17 మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు రంగం సిద్దంచేసుకుంటుంటే, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో ఈ దుర్మార్గ చర్యను ఖండిస్తూ మెడికల్ కాలేజీలను పేద ప్రజలు కోసం వీటిని కాపాడుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని అందుకోసం వైస్సార్సీపీ పిలుపుతో కోటి సంతకాలు భాగంగా పార్టీ కార్యకర్తలు గడపగడపకు వెళ్ళి, సంతకాలు చేయించి, మెడికల్ కాలేజీలకు సంఘీభావం కోరామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కుసుమే సురేష్, కొలుకులూరి సతీష్, బొట్టా సుధాకర్, కేతా లక్ష్మణరావు,కడలి శ్రీనివాస్,దిద్దే నరేష్ ఇళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శైలజ పూజలు



పెనుగొండ,మేజర్ న్యూస్: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ నగరేశ్వర మహిషాసుర మర్దిని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని గురువారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆమెకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ మాట్లాడుతూ ఆలయ పూజారులపై భక్తులు చేసిన ఫిర్యాదులను విచారణ చేసి తగు చర్యలకు ఆదేశించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయ సిబ్బంది నడుచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంలో ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, తహసిల్దార్ జి. అనిత కుమారి, సర్పంచ్ నక్క శ్యామల సోనీ తదితరులు ఉన్నారు.

## శ్రీ మద్ది దేవస్థానంలో ఫుడ్ కమీషన్ మెంబర్ లక్ష్మి రెడ్డి పూజలు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంకు గురువారం శ్రీ స్వామి వారి దర్శనార్థం స్టేట్ ఫుడ్ కమీషన్ మెంబర్ ఇ.లక్ష్మి రెడ్డి విచ్చేసి శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరికి ఆలయ ముఖ మండపం నందు వేద ఆశీర్వచనం గావించి శ్రీ స్వామి వారి దుస్సాలువాతో సత్కరించి శ్రీ స్వామి వారి చిత్ర పటమును బహుకరించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలియజేశారు.

# హెల్త్ సెంటర్‌కు కుర్చీలు బహుకరణ



పాలకొల్లు,మేజర్ న్యూస్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రాజీవ్ నగర్ లో గల హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లొ ప్రతి నెల సంచార చికిత్స కార్యక్రమం ద్వారా మెడికల్ క్యాంప్ నిర్వహించి బీపీలు. షుగర్. ఇతర వ్యాధిగ్రస్తులను పరీక్షించి మందులు అందజేయడం జరుగుతుందని.

ఈ క్యాంపుకు వచ్చేవారికి కూర్చొనుటకు కుర్చీలు లేవని డాక్టర్ నవ్య జీవన్ కోరగా. పెన్మచ్చ వెంకట రామ సూర్యనారాయణ రాజు (రామసూరి) వెంటనే 10 కుర్చీలు డాక్టర్ నవ్య జీవన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య జీవన్ రామ సూరికి ధన్యవాదాలు తెలియజేశారుకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు.సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వర రావు.హెల్త్ అసిస్టెంట్ దివాకర్ బాబు. ఏఎన్ఎం రత్నకుమారి. ఎంఎల్ హెచ్ పి మార్త. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో శ్యాంబాబు ఇంటిపై దాడి చేసిన వారిని శిక్షించాలి




బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : భాషా శ్యాంబాబు అనే వ్యక్తి ని హత్య చేయాలని చూస్తూ భూమిని లాక్కుంటారా చట్టాలను, కోర్టు జడ్జిమెంట్లను, న్యాయాన్ని లెక్కచేయకుండా బెదిరింపులకు , దాడులకు దిగుతారా అంటు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ధర్మల సురేష్,కారం రాఘవ, ఈపిచర్ల భూషణం,తగరం బాబురావు,ఎస్ రామ్మోహన్ ప్రశ్నించారు.బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భాషా శ్యాం బాబు ఇంటిపై దాడి చేసిన వారిపై సమగ్ర విచారణ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళిత కుటుంబానికి చెందిన ఆయన గత 20సంవత్సరాల క్రితం బుట్టాయిగూడెం పంచాయతీ మర్రిగూడెం గ్రామంలో సుమారు 80 ఎకరాల భూమిని కోర్టు తీర్పుల ద్వారా హక్కులను సాధించుకున్నారని తెలియజేశారు.ఈ భూమిలో 30ఎకరాలను బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన ఒక కుటుంబం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో పెట్టారని కోర్టు వివాదం నడుస్తుందని తెలియజేశారు.

ఈ విషయంపై భాషా శ్యాంబాబు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు.గత 3 సంవత్సరాల నుండి మర్రిగూడెం గ్రామంలోని కొంతమంది అలాగే కొంతమంది స్వార్ధపరులు ఆయన భూమిలోకి ప్రవేశించి పంటలను ఎత్తుకు పోవడం,కుటుంబం పై భౌతిక దాడులు చేయడం, గాయ పరచడం అనేకసార్లు జరిగినట్లు గుర్తు చేశారు. అక్టోబర్ 25వ తేదీన నెంబర్ ప్లేటు లేని కారులో డ్రైవరుతో నలుగురు దుండగులు కృష్ణాపురంలో ఉన్న శ్యాంబాబు ఇంటిపై దాడి చేసి ఇంటిలో ఉన్న అమ్మ వెంకయ్యమ్మను బెదిరించి నట్లు చెప్పారు. ఆయనను అడ్డు తొలగించుకోవడం కోసమే ఈ దాడి చేసినట్లు ఆరోపించారు. ఈ విషయంపై పోలీసు స్టేషన్లో కేసు పెట్టారని దీనిపై సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భాషా శ్యాంబాబు,భాషా రాజేష్,భాషా వెంకాయమ్మ, వేములూరి వెంకటలక్ష్మి, వేములూరి ముకుంద, భాషా సౌజన్య, భాష సరస్వతి, నిట్టా పుల్లయ్య, నిట్టా అనంతలక్ష్మి తదితరులు ఉన్నారు.

## దుమ్ముతో అనారోగ్యం - ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్డుపై నిరసన



కామవరపుకోట,మేజర్‌న్యూస్: దుమ్ముతో తాము తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నామని మండలంలోని తడికలపూడి గ్రామంలో కొత్త చెరువు కాలనీ వాసులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఏలూరు - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిపై వాహనాలతో దుమ్ము ఇళ్లల్లోకి రావడంతో తాము తీవ్ర అనారోగ్యం భారిన పడుతున్నామని కొత్తచెరువు కాలనీ వాసులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికి అయినా సంబంధిత అధికారులు, నియోజకవర్గ ప్రజాప్రతి నిధులు పట్టించుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్టు వారు తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన స్వీయ ఆదాయ వనరుల శిక్షణ



పెనుగొండ ,మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీల్లో సొంత ఆదాయ వనరులు పెంపొందించాలని ఎం పిడిఒ టి.సూర్య నారా యణ మూర్తి అన్నారు. పెనుగొండ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వీయ ఆదాయ వనరుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రెండురోజుల పాటు జరిగిన ఈ శిక్షణా శిబిరంలో గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంపొందించడం, సమర్థవంతంగా నిర్వహించడం పై అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, మండల అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ నిపుణులు, ఈ-గవర్నెన్స్ సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు. శిక్షణలో ఆస్తిపన్ను అంచనా, వసూలు విధానాలు, వ్యాపార లైసెన్సుల జారీ, పునరుద్ధరణ, నీటి చార్జీలు, పారిశుద్ధ్య రుసుముల నిర్వహణ అంశాలపై వివరంగా చర్చించారు.

## విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలి



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ మెంబర్ ఈ.లక్ష్మీ రెడ్డి ఆదేశించారు.మండలంలోని బుసరాజు పల్లి గురుకుల బాలికల పాఠశాల, బుట్టాయిగూడెంలోని బాలికల కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. ఆయా కళాశాలలో వంటశాలలను సందర్శించి వండిన వంటలను రుచి చూశారు.భోజనాలు బాగుంటునాయా లేదా రోజు ఇలానే పెడుతున్నారా అని కళాశాల విద్యార్థినీలను అడిగి తెలుసు కున్నారు. రికార్డులను పరిశీలించారు.గురుకుల పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రిమార్కులు ఏమైనా ఉంటే రాయాలని సిబ్బందికి సూచించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. బుట్టాయిగూడెం, మర్ల గూడెం అంగన్వాడి సెంటర్లను సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు ఇస్తున్న మెనూ వివరాలను అడిగి తెలుసు కున్నారు. అంగన్వాడి కేంద్రంలో గుడ్లను వాటి బరువును తూకం వేయించి పరిశీలించారు.ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని అన్నారు. ఆయనతోపాటు బుట్టాయిగూడెం జీలుగుమిల్లి ఏటిడబ్ల్యూటు జనార్ధన్ , శ్రీవిద్య వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం





**- ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి**
**- నగర కమిటీ,14 పార్టీ అనుబంధ విభాగాల కమిటీల ప్రమాణం**

**ఏలూరు,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా అండగా నిలిచి కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన ప్రాధాన్యం, గుర్తింపు తప్పకుండా లభిస్తాయని ఎమ్మెల్యే బడేటి చంటి భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 18నెలల కాలంలో కార్యకర్తలు తలెత్తుకుని తిరిగేలా ప్రజాహితం కోరుతూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు కొంతమందికి గుర్తింపు ఇచ్చామని, రానున్న కాలంలో అందరికీ అవకాశాలు అందేలా తాను కృషిచేస్తానని ఎమ్మెల్యే బడేటి హామీ ఇచ్చారు.గురువారం సాయంత్రం జరిగిన తెలుగుదేశం పార్టీ ఏలూరు నియోజకవర్గ సంస్థాగత కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో పార్టీ పరిశీలకులు మీరావలీ, ఉన్నమట్ల సునీతతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, తన ప్రసంగం ద్వారా నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు. అమీనా పేటలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం నగర కమిటీ,14 పార్టీ అనుబంధ విభాగాల కమిటీల ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణంలో ఉత్సాహభరితంగా కొనసాగింది. తొలుత పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నగరంలోని 50 డివిజన్‌లను కూటమి కైవశం చేసుకునేలా పనిచేయాలన్నారు.ఆ గెలుపు చూసి ప్రత్యర్థుల వెన్నులో వణుకుపుట్టాలని పేర్కొన్నారు.పార్టీ పరిశీలకులు మీరావలీ,ఉన్నమట్ల సునీత మాట్లాడుతూ అందరి అభిప్రాయాల్ను పరిగణనలోకి తీసుకుని, ఏకాభిప్రాయంతో పార్టీ కమిటీలను నియమించినందుకు ఎమ్మెల్యే బడేటి చంటికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో అందరూ సమిష్టి కృషిచేయాలన్నారు. అనంతరం నగర కమిటీతో పాటూ అనుబంధ కమిటీల సభ్యులతో ఎమ్మెల్యే బడేటి చంటి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉప్పాల జగదీష్‌బాబు,కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,ఎస్సెమ్మార్ పెదబాబు, కొల్లేపల్లి రాజు,పార్టీ సీనియర్ నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, ఈతకోట శ్రీనివాసరావు, బెల్లపుకొండ కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**- బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ఉజ్వల యోజన పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ కనెక్షన్లు కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరుపేదల కోసం ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నట్లు తెలిపారు.జీలుగుమిల్లి లోని శ్రీ చిన్నయ్య సూరి హెచ్.పీ. గ్యాస్ ఏజెన్సీ ఉచిత గ్యాస్ కనెక్షన్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగి అర్హులైన అందరూ వినియోగించుకోవాలని సూచించారు.ముఖ్యంగా, ఒంటరి మహిళలు ఎటువంటి గ్యాస్ కనెక్షన్ లేని వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుడ్ల రాంబాబు తెలియజేశారు.

# నాగ హారికది హత్య అని మొత్తుకున్నా పోలీసులు వినలేదు



**- దీని వెనుక మాజీ మంత్రి కారుమూరి హస్తం**
**- ఎమ్మెల్యే ఆరిమిల్లి సమక్షంలో మృతురాలి అమ్మమ్మ పార్వతి ఆరోపణలు**

**తణుకు మేజర్ న్యూస్ :** తణుకు మండలం ముద్దాపురం గ్రామంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ముళ్ళపూడి నాగ హారిక హత్య చేశారని ఎంత మొత్తుకున్నా అప్పట్లో పోలీసులు కనీసం పట్టించుకోలేదని మృతురాలి అమ్మమ్మ గజ్జరపు పార్వతి అన్నారు కేవలం అప్పటి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఒత్తిడితోనే పోలీసులు కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. గురువారం ఎమ్మెల్యే రాధాకృష్ణతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. నేరచరిత్ర కలిగిన తన అల్లుడు ముళ్ళపూడి శ్రీను, రెండో భార్య ముళ్ళపూడి రూపా కలిసి తన మనవరాలిని అత్యంత క్రూరంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆస్తి కోసమే తన మనవరాలిని పొట్టన పెట్టుకున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. అంతకుముందు 2003లో సైతం నాగ హారిక తల్లి, తన కూతురు వసంతను సైతం భర్త ముళ్ళపూడి శ్రీను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని చెప్పారు. అయితే నాగ హారికకు వచ్చే ఆస్తిపై కన్నేసిన సవతి తల్లి ముళ్ళపూడి రూప, భర్త ముళ్ళపూడి శ్రీను కలిసి ఆమె తలపై కొట్టి ఆపై పెట్రోల్‌పోసి తగలబెట్టారని గుర్తు చేశారు.

ఇది హత్య అని చెబుతున్నప్పటికీ అప్పటి సీఐ ఆంజనేయులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫోరెన్సిక్ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టు కేవలం హత్య అని నిర్ధారించడంతో పోలీసులు నిందితులను అరెస్టు చేశారని చెప్పారు.అయితే మూడేళ్ల పాటు తమను మానసిక క్షోభకు గురిచేసిన అప్పటి సీఐ ఆంజనేయులు,కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన 'జోగాడ '



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** వైసిపి అద్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ప్రదాన కార్యలయంలోని పాలకొల్లుకు చెందిన పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ఉమామహేశ్వరరావుతో కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను గళమెత్తాలని, పార్టీ ప్రయోజనాల కోసం విస్తృత స్థాయిలో ఉద్యమించాలని సూచించారు.

## ఏసీబీ అధికారులమంటూ వచ్చే నకిలీలను నమ్మొద్దు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** చాట్రాయి మండలంలో ఏసీబీ అధికారుల పేరిట కొంతమంది నకిలీలు ఉద్యోగులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ వి.సుబ్బరాజు స్పందించారు. ఇటువంటి నకిలీల ఫోన్ కాల్స్ నమ్మవద్దని, ఏ సీబీ అధికారులు ఆ విధంగా ఎప్పుడూ ఫోన్ చేయరన్నారు.ఏసీబీ అధికారులమంటూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే అటువంటి సమాచారాన్ని ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ (1064) లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలనీ సుబ్బరాజు చెప్పారు.

## ఘనంగా సాయిబాబా 26వ వార్షికోత్సవం వేడుకలు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం కూచింపూడి గ్రామంలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో సాయి బాబావారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ బాబా వారి ఆలయం 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామోత్సవం నిర్వహించడం జరిగిందని,ఈ గ్రామోత్సవంలో భక్తులు బాబా వారికి నీరాజనాలు, పూలు పండ్లు సమర్పించి బాబా వారి ఆశీస్సులు పొందారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చీమల సుబ్బారావు,పిరాట్ల సూర్యనారాయణ, మల్లుల రామకృష్ణ, ముత్యాలరాజేష్,రామానుజచిన్న,భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల దాడిలో గాయపడిన విద్యార్థులకు ఎమ్మెల్యే 'పత్సమట్ల' పరామర్శ



**భీమడోలు/ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యా ర్థులు స్కూల్ నుండి హాస్టల్‌కి వెళున్న సమయంలో పశువుల దాడికి గురై గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో గాయపడిన విద్యార్థులు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు వెంటనే ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, వారికి ఉత్తమ వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.